

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## వైసిపి పార్టీకి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే వంటేరు !



**కావలి, మార్చి 15 ప్రభాతవార్త :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రాజకీయ సలహా కమిటీ సభ్యుడుగా, వైసిపి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి రాజీనామా లేఖను పంపినట్లు చెప్పారు. కార్యకర్త కన్నా హీనంగా చూశారు. ఇక ఇమడ లేక ఆత్మగౌరవాన్ని చంపుకోలేక పార్టీకి రాజీనామా చేసినట్లు సంచలన ప్రకటన చేశారు. శుక్రవారం కావలిలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వంటేరు మాట్లాడారు. ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఆహ్వానం మేరకు 2014 సంవత్సరంలో వైసిపి పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. ఆనాటి ఎన్నికలలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి విజయానికి తనతో పాటు మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గ్రంధి యానాదిశెట్టిలం ముగ్గురు కలిసి కష్టపడి పనిచేశామన్నారు. ప్రతాప్‌రెడ్డిని గెలిపించామన్నారు. గెలిచిన వ్యక్తి దగ్గర ఇమడ లేక ముగ్గురం వైసిపి పార్టీకి దూరం కావడం జరిగిందన్నారు. 2019లో ఉదయగిరిలో మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి గెలుపుకు అహర్నిశలు పాటుపడ్డానన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలోని 8 మండలాలకు సంబంధించి ఒక్క జలదంకి మండలంలోనే 8 వేల 700 ఓట్ల మెజార్టీ తెచ్చామన్నారు. వైసిపి పార్టీలో చేరి పది సంవత్సరాలైందన్నారు. ఎన్నికలు రావడం అభ్యర్దులను గెలిపించడం తప్ప పార్టీలో సముచిత స్థానం కల్పించలేదన్నారు. ఒక మాజీ ఎమ్మెల్యే అయినా తనకు వైసిపి పార్టీలో అన్యాయం జరిగిందన్నారు. ఆత్మగౌరవం, గౌరవం లేని చోట ఇమడలేక పార్టీకి గుడ్‌బై చెప్పానన్నారు. తనకు ఏ పార్టీలో ఆత్మగౌరవం లభిస్తుందో ఆ పార్టీలో చేరుతానన్నారు. ఏ పార్టీలో చేరేది రెండు, మూడు రోజులలో ప్రకటిస్తానన్నారు. తాను వైసిపికి రాజీనామా చేస్తున్నట్లు ప్రచారం రావడంతో బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్, టిడిపి, బిఎస్‌పి పార్టీల అగ్రనేతల నుంచి ఆహ్వానం అందుతుందన్నారు. అందరు తనకు టచ్‌లోనే వున్నారన్నారు. నా అభిమానులందరితో చర్చించి వారి అభిష్టం మేరకు వారు సూచించిన పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. టిడిపిలో చేరుతారా అన్న ప్రశ్నకు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, విజయసాయిరెడ్డిలు కూడా తనతో మాట్లాడుతున్నారన్నారు. కంటి తుడుపు చర్యలలో భాగంగా తనకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రాజకీయ సలహా కమిటీ సభ్యునిగా పదవి కట్టబెట్టారన్నారు. ఆ కమిటీకి చైర్మన్ ఎవరు తెలియదన్నారు. కమిటీ సభ్యులెవరో కూడా తెలియదన్నారు. అలాంటి పదవి తనకు కట్టబెట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కావలి, ఉదయగిరి నియోజకవర్గాలలో వైసిపికి సంబంధించిన ఏ కార్యక్రమం జరిగినా తనను పిలిచిన పాపనపోలేదన్నారు. విష్ణుతో తనకు మంచి సత్సంబంధాలు వున్నాయి. మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డిని ఇటీవల కలిసి ఏమి మాట్లాడారు అన్న ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పారు. విష్ణువర్ధన్‌రెడ్డి, తాను మంచి స్నేహితులమని వంటేరు తెలిపారు. ఇద్దరం ఒకరి బాగోగులు ఒకరం తెలుసుకుంటూ పలకరించుకుంటామన్నారు. అంతేతప్ప రాజకీయ సమీక్షలు అంటూ ఏమి లేవన్నారు. రామాయపట్నం పోర్టు కోసం పాదయాత్ర చేసినప్పుడు విష్ణువర్ధన్‌రెడ్డి మద్దతు ఇచ్చారన్నారు. అయితే తన అభిమానులంతా తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గుచూపుతున్నారని వంటేరు చెప్పకనే చెప్పడం కొసమెరుపు. మెట్టుకూరు రాంజీవ్‌రెడ్డి, పాతవూరు రామిరెడ్డి, జెడి మల్లికార్జున, మాజీ మండలాధ్యక్షుడు వంటేరు జయచంద్రరెడ్డి, విశ్రాంత ఉద్యోగి అజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కాకర్ల సురేష్ ను భారీ మెజారిటీతో గెలిపిస్తాం..



**వరికుంటపాడు, మార్చి 15, ప్రభాతవార్త :** టీడీపీ, జనసేన, భాజపా ఉమ్మడి అభ్యర్థి, ప్రజా సేవకుడు కాకర్ల సురేష్ ను భారీ మెజారిటీ తో గెలిపించుకుంటామనీ మండలంలోని గణేశ్వరాపురం టీడీపీ నేత పేరం సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం వరికుంటపాడు లో జరిగిన కాకర్ల ఆత్మీయ పరిచయ సమావేశానికి గణేశ్వరాపురం గ్రామం నుండి పేరం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాది మంది టీడీపీ కార్యకర్తలు తరలివచ్చారు. సభ ప్రాంగణంలో కాకర్ల సురేష్ నామస్మరణ తో మారుమోగింది. అనంతరం వెంకటేశ్వర్లు స్వామి చిత్రపటాన్ని అందజేశారు. శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పేరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో కాకర్ల సురేష్‌ను గెలిపించుకునేందుకు ప్రతి టీడీపీ కార్యకర్త కృషి చేయాలనీ కొరారు. తమ గ్రామంలో ప్రతి ఇంటిలో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడుతుందనీ, కాకర్ల సురేష్ నేతృత్వంలో గణేశ్వరాపురం గ్రామంలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువేళ్తామన్నారు. నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న కాకర్ల సురేష్ ను గెలిపించాలనీ కొరారు. ఈ కార్యక్రమములో నేతలు బొనముక్కల వెంకటేశ్వర్లు, వీం నారాయణ, రాజశేఖర్, ఖాజావలి, బొనముక్కల భాస్కర్, లేగల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో అధికారులు ఎన్నికల కసరత్తుకు సమావేశం



**ఉదయగిరి, మార్చి 15, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన ఉదయగిరిలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆర్వో రమేష్‌రాజ్ ప్రేమ్‌కుమార్ తహశీల్దార్ నెహ్రూబాబు ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని తహశీల్దార్లు, ఎంపిడివోలు, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు రాబోయేఎన్నికల్లో అధికారుల యొక్క విధివిధానాలను, నిర్వహించే బాధ్యతలను వీడియో కాన్ఫరెన్స్‌లో చర్చించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేవిధంగా అధికారులు చర్యలు చేపట్టలని, ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందికి తగిన ఏర్పాట్లు చేయాలని వారు సూచించారు. కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను అధికారులకు వివరించినట్లు తహశీల్దార్ నెహ్రూబాబు తెలిపారు. జరగబోయే ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత శాఖలు పై అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు చేసి ప్రతి ఒక్కరూ ఓటును ప్రశాంతంగా వినియోగించుకునే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు.

## మత్స్యకారుల కలల సహాకారమే ఫిషింగ్ జట్టీ



**ముత్తుకూరు, మార్చి 15, ప్రభాతవార్త :** మత్స్యకారుల కలల సహాకారం చేసి వారి అభ్యున్నతకి కారుకులైన రాష్ట్రముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మత్స్యకారుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపు తున్నామన్నారు. శుక్రవారం మండలంలోని నేలటూరుపాలెంలో నిర్మితమవుతున్న ఫిషింగ్ జట్టీ నిర్మాణ పనులను ఆదాని కృష్ణపట్నం పోర్టు ప్రతినిధి గంటా వేణుగోపాల్‌రావు, మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు వేట సమయంలో తమ పడవలను తీరప్రాంతాల్లో పెట్టుకునే టప్పుడు ఇబ్బందులు పడేవారని, ఆ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆదాని కృష్ణపట్నం పోర్టు సిఎస్ఆర్ నిధుల ద్వారా 20లక్షలతో ఫిషింగ్ జట్టీ నిర్మించడం త్వరితగతిన పూర్తిచేస్తారన్నారు. ఆంధ్రరాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పెట్టిన పథకాలే వైసీపీకి శ్రీరామరక్షఅని టిడిపి, జనసేనా, బిజెపి ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా వైసీపీకే ప్రజలు బ్రహ్మరథం పడతారన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి పరిశ్రమలు రావడం ఇష్టంలేదని, కంటైనర్ టర్మినల మూయడంలేదని, ఎంతచెబుతున్నా పెడచెవిన పెట్టి రాజకీయ లబ్ధికోసం ఉద్యోగస్తులపై దండెత్తడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యంవహిస్తున్నా కాబట్టి ఉద్యోగ స్తులకు క్షమాపణ చెబుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆదాని కృష్ణపట్నం పోర్టు యాజమా న్యయం, సీఈవో జిజెరావును, ఆదాని ప్రతినిధిగంటా వేణుగోపాల్‌రావును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గండవరం సుగుణ, జడ్పిటిసి బందెల వెంకట రమణయ్య, స్థానిక సర్పంచ్ కనకయ్య, స్థానిక నాయకులు రామ్మోహన్‌రెడ్డి, జానకిరామిరెడ్డి, మునుకూరు జనార్ధన్‌రెడ్డి, పల్లంరెడ్డి జనార్ధన్‌రెడ్డి, దువ్వూరు చంద్రశేఖర్‌రెడ్డి, గండవరం సూరి, కట్టా సుబ్రహ్మణ్యం, అగ్ని తదితరులు పాల్గొన్నారు.

## విజయ్‌సాయి రెడ్డిని కలిసిన జగన్ రెడ్డి



**నెల్లూరు రూరల్, మార్చి 15, ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా వింజమూరు వైయస్సార్సీపి యువ నాయకుడు జగన్ రెడ్డి శుక్రవారం నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయ్ సాయి రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూల మాలతో సత్కరించారు.

## ఎన్నికల నిర్వహణ నిష్పక్షపాతంగా నిర్వహించాలి



**నెల్లూరు అర్బన్, మార్చి 15, ప్రభాతవార్త :** జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛగా ప్రశాంతంగా నిర్వహించడానికి రిటర్నింగ్ అధికారులు, డిఎస్పీలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ నిష్పక్షపాతంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను తూచాతప్పకుండా ఏ విధమైన ఫిర్యాదులు రాకుండా ఎన్నికలు సమర్ధవంతగా నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో నామినేషన్ కేంద్రాల వద్ద 100మీటర్ల దూరంలో లైన్స్ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అదనపు పోలీస్ బలగాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్‌పిసిహెచ్ సౌజన్య, జిల్లా రెవెన్యూ అధికారిలవన్న, కందుకూరు రిటర్నింగ్ అధికారి విద్యాధరి, నెల్లూరు రిటర్నింగ్ అధికారి మలోల, కావలి రిటర్నింగ్ అధికారి సీనానాయక్, ఆత్మకూరు రిటర్నింగ్ అధికారి మధులత, ఉదయగిరి రిటర్నింగ్ అధికారి ప్రేమ్‌కుమార్, నెల్లూరురూరల్, అర్బన్, ఆత్మకూరు, కావలి, కందుకవారు, డిఎస్పీలు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి సంపద సృష్టించాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రిగా గద్దెనెక్కాలి !



**కావలి, మార్చి 15 ప్రభాతవార్త :** రాష్ట్రానికి సంపద సృష్టించాలంటే అది చంద్రబాబు వల్లే సాధ్యమవుతుందని అందువల్ల ఆయనను ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాల్సిన అవసరం ఎంతైనా వుందని రాజ్యసభ సభ్యులు, టిడిపి నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. కావలి పట్టణంలోని విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో వేమిరెడ్డితో పాటు కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడారు. చంద్రబాబు పేరు వింటేనే సాఫ్ట్‌వేర్ రంగం గుర్తుకు వస్తుందన్నారు. యువతకు ఉపాధి లభించాలన్నా, రాష్ట్రానికి సంపద సృష్టించాలన్నా నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా గద్దెనెక్కాల్సిందేనన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపే సత్తా కలిగిన చంద్రబాబు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలన్నారు. రాష్ట్రం బాగుండులన్నా, చదువుకున్న విద్యార్థుల జీవితాలకు సార్థకత రావాలన్నా చంద్రబాబునాయుడు రావాలన్నారు. ఓటు వజ్రాయుధం కన్నా శక్తివంతమైందని తెలిపారు. రాష్ట్ర భవితను దృష్టిలో పెట్టుకుని మీ ఓటు వేమిరెడ్డికి, కావ్య కృష్ణారెడ్డికి వేసి గెలిపించాలన్నారు. సిబిఎన్ రావాలి, రాష్ట్రం మారాలి, వేమిరెడ్డి, కావ్యగెలవాలి, నెల్లూరు, కావలి రూపురేఖలు మారాలి అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ భవితకు బంగారు బాటలు పడాలంటే చంద్రబాబు రావాలన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకు అధ్యాపకుల మార్గదర్శనంలో సమున్నత చదవులు చదవాలన్నారు. అభిరుచికి తగిన విభాగాన్ని ఎంచుకుని నైపుణ్యాలు సాధించాలన్నారు. చదువులకు తగిన ఉద్యోగాలు రావాలంటే అవకాశాలను సృష్టించుకోవాలన్నారు. యువత ఉపాధి కల్పనలో కీలకమైన పారిశ్రామిక రంగంలో విప్లవాత్మక అభివృద్ధి జరగాలన్నారు. అది జరగాలంటే దూరదృష్టితో ప్రభుత్వ పాలసీని రూపొందించుకుని సంపద సృష్టించుకునే వ్యవస్థీకృత విధానాలు అమలుచేసే నాయకత్వం వుండాలన్నారు. రాష్ట్రం బాగుండాలన్నా, చదువుకున్న విద్యార్థులకు జీవితాలు మెరుగుపడాలన్నా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా గద్దెనెక్కాలన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, టిడిపి కావలి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ దత్తాత్రేయశర్మ, డాక్టర్ నాగం శేషయ్య, విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ లంతా వైసీపీ వెంటే



**నెల్లూరురూరల్, మార్చి 15, ప్రభాతవార్త:** పార్టీ కండువా కప్పి వైసీపీలోకి ఆహ్వానించిన రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 30వ డివిజన్ వైయస్సార్ నగఱ కు చెందిన పంజాక్షం వసంతమ్మ వారి మిత్ర బృందం 50 మంది మహిళలతో శుక్రవారం నెల్లూరు రూరల్ వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి వైఈసీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి వైయస్సార్సీపీ లోకి సాదరంగా ఆహ్వానించారు. స్వచ్ఛందంగా పార్టీలో చేరిన వైయస్సార్ నగర్ చెందిన పంజాక్షం వసంతమ్మ వారి మిత్రబృందాన్ని రూరల్ వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి అభినందించారు. భవిష్యత్తులో వారందరికీ అన్ని విధాల సహాయ సహకారాలు అందించి అండగా ఉంటామని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన పంజాక్షం వసంతమ్మ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిలకు పుష్ప గుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించారు. 30వ డివిజన్ వైయస్సార్సీపి నాయకులు వీరప్ప రెడ్డి నారాయణరెడ్డి, ముత్తంగి రామయ్యల ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. నవీన్ రెడ్డి, చిన్న రత్తయ్య, అనిల్, రత్నమ్మ, ప్రవీణ్ తదితరులతో పాటు వైయస్సార్సీపీనాయకులు, , అభిమానులు పాల్గొన్నారు

## గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం: విజయసాయి రెడ్డి



**నెల్లూరు రూరల్, మార్చి 15, ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో నెల్లూరు పార్లమెంటు, దాని పరిధిలోని అసెంబ్లీ స్థానాలలో పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని నెల్లూరు పార్లమెంటు సమన్వయకర్త ఎంపి విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో పార్లమెంటు పరధిలోని నియోజకవర్గాల పరిశీలకులు, కోఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని విధాలుగా ఎన్నికలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు ఎన్నికల కోసం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, పార్టీలోని ఇతర నాయకులతో సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత నియోజకవర్గ పరిశీలకులు, కోఆర్డినేటర్లపై ప్రధానంగా ఉందన్నారు. ఎన్నికలకు బూత్ కమిటిలు చాలా కీలకం కావున వివిధ నియోజక వర్గాలలో పెండింగ్‌లో ఉన్న బూత్ కమిటిలను త్వరగా పూర్తి చేయాలని కోరారు. పార్లమెంటు స్థాయిలో పార్టీ మేనిఫెస్టో తయారు చేసేందుకు సూచనలు ఇవ్వాలని వారిని కోరారు.. క్షేత్ర స్థాయిలో ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టే ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. నియాజకవర్గాలలో ఎన్నికల ప్రచార సమావేశాలను ఎలా నిర్వహించాలో కూడా కసరత్తు చే యాలన్నారు. ఈ సమావేశాలను పార్లమెంటు సభ్యులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గసమన్వయకర్త ఆదాల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు చంద్రశేఖర్‌రెడ్డి, బల్లికళ్యాణ్ చక్రవర్తిపాల్గన్నారు.

## ప్రజా ప్రయోజనాల దృష్ట్యా బీజేపీతో పొత్తు



**నెల్లూరు మార్చి 15, ప్రభాతవార్త-వైద్యం :** రాష్ట్ర ప్రజా ప్రయోజనాల కోసమే బీజేపీతో పొత్తుకున్నామని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ, రాజ్యసభ సభ్యుడు, టీడీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు ఉద్ఘాటించారు. శుక్రవారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న బీజేపీ కార్యాలయానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి వేమిరెడ్డి, పొంగూరు, కోటంరెడ్డిలని మర్యాదపూర్వకంగా ఆహ్వానించాడు. ఈ సందర్భంగా మొదట వారిని బీజేపీ నాయకులు, కార్యకర్తలు శాలువా కప్పి, పూలబొక్కేలను అందచేసి సన్మానించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి బీజేపీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ నా గెలుపుకు కృషి చేయాలని కోరాడు. నేనెప్పుడూ మీకు అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చాడు. అందుకు బీజేపీ నేతలు మీ గెలుపుకు తప్పకుండా మేమంతా కృషి చేస్తామని వారు ఆయనకి హామీ ఇచ్చారు. నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షసపాలన అంతమొందించేందుకే బీజేపీతో టీడీపీ, జనసేన పొత్తు పెట్టుకుందన్నాడు. నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డిని, నగర ఎమ్మెల్యేగా నన్ను గెలిపించాలని, అందుకు మీ సహకారాన్ని మాకు అందించాలన్నాడు. టీడీపీ హయాంలోనే కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులను తెచ్చి నగర అభివృద్ధికి కృషి చేశానన్నాడు. ఏ నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా, కేంద్ర సహకారం అవసరమన్నాడు. దేశం మోదీ నాయకత్వంలో ఎంతో అభివృద్ధి చెందుతోందన్నాడు. ఈ కార్యక్రమంలో నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాకాటి నారాయణరెడ్డి, జాతీయ కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, రాష్ట్ర సెల్స్ మోర్చా ఇన్‌చార్జ్ పుట్టేటి సురేంద్రరెడ్డి, కందికట్ల రాజేశ్వరి, తాళ్ళపాకఅనూరాధ, రూప్‌కుమార్ యాదవ్, గుండ్లపల్లి భరత్‌కుమార్‌యాదవ్, కర్నాటి ఆంజనేయరెడ్డి, కమల, విజయ, రఘునాథరాజు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సేవే మా లక్ష్యం

**నెల్లూరు మార్చి 15, ప్రభాతవార్త-వైద్యం :** మేము డబ్బులు కోసం రాజకీయాల్లోకి రాలేదని, ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చామని, రాజ్యసభ సభ్యుడు, తెలుగుదేశం పార్టీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీమంత్రి పొంగూరు నారాయణలు వక్కాణించారు. శుక్రవారం నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న అనిల్ గార్డెన్స్ నగర నియోజకవర్గ సమావేశం జరిగింది. మొదట ఎన్నికల టీడీపీ ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వేమిరెడ్డి, నారాయణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిక కార్యకర్తకు అండగా ఉంటామన్నారు. నారాయణని చూసి అందరూ చూసి నేర్చుకోవాలని, ప్రజలకు సేవ చేసేందుకు ఆయన తపన పడుతుంటాడని వేమిరెడ్డి అన్నారు. ఆయన ఇన్స్‌స్టిట్యూట్ లాగా రాజకీయం చేస్తున్నారని కొనియాడాడు. నారాయణ సిస్టంలో గెలుపు తథ్యమని, నేను ఎంపీగా అభ్యర్థిగా గెలిస్తే నారాయణని చూసి సిస్టం పెటుకుంటనానని అన్నాడు. రాజకీయ నాయకులందరూ ఇలాంటి సిస్టం పెట్టుకుని అన్ని లీగల్‌గా, నో ఇల్లీగల్‌గా అని పేర్కొన్నారు. నారాయణ గెలుపుని ఎవ్వరు ఆపలేరన్నారు. నగరంలో నారాయణ అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నాడని వేమిరెడ్డి ధీమా వ్యక్తంచేశాడు. నారాయణ మాట్లాడుతూ వైసీపీలో ఏ ఒక్కరికి గౌరవం లేదన్నారు. జగన్ సీఎం అయ్యాక అరాచకపు పాలనని సాగిస్తున్నాడని ఆయన ఆరోపించాడు. టీడీపీ హయాంలోనే 90శాతం అభివృద్ధి పనులు పూర్తిచేస్తే మిగిలిన 10శాతం పనులను ఈ వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయకుండా చేతులెత్తేసిందన్నాడు. రాష్ట్రం అభివృద్ధి కావాలంటే కేంద్రం సహకారం కావాలన్నాడు. ఒక మంచి అభ్యర్థి వేమిరెడ్డి పోటీ చేస్తున్నాడని, ఆయన్ని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నాడు. దోమలు లేని నగరంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యమన్నాడు. టీడీపీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, తాళ్ళపాక అనూరాధ, ముప్పాళ్ళ విజేతరెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామాలలో, పట్టణాలలో వాలంటీర్లు రాజకీయాలు చేస్తే జైలుకే




**కావలి, మార్చి 15 ప్రభాతవార్త :** పట్టణాలలో, గ్రామాలలో వాలంటీర్లు రాజకీయాలు చేస్తే జైలు పాలవుతారని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. శుక్రవారం కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వాలంటీర్లు దళిత, గిరిజన, యానాది కాలనీలపై రాజకీయాలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అలాంటి వారు జైలు పాలవుతారని హెచ్చరించారు. రాష్ట్రంలో రెండు, మూడు రోజులలో ఎన్నికల షెడ్యూల్ రాబోతుందన్నారు. మన రాష్ట్రంలో సచివాలయాల పరిధిలో ప్రతి 50 ఇళ్ళకు ఒక వాలంటీర్‌ను పెట్టిన విషయం తెలిసిందేనన్నారు. ఈ వాలంటీర్లు సామాజిక సేవ చేయమంటే అధికార పార్టీకి సేవ చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇటువంటి పరిస్థితులలో ఎన్నికల కమీషన్ వాలంటీర్లను ఎన్నికలకు దూరంగా పెట్టాలని వారికి ఎలాంటి బాధ్యతలు ఇవ్వవద్దని కలెక్టర్‌కు ఆదేశాలు వచ్చాయన్నారు. అయితే ప్రస్తుతం వాలంటీర్లు రాజకీయ నాయకుల అవతారం ఎత్తారన్నారు. అధికార పార్టీలో చేరి ఆ జెండా మోయడం వల్ల వాలంటీర్లు ముఖ్యనాయకులుగా మారారన్నారు. ఈ వాలంటీర్లు దళిత, గిరిజనులు, యానాదులు నివసించే కాలనీలపై పడి రాజకీయం చేస్తున్నారన్నారు. మీ డేటా అంతా మా దగ్గర వుంది, మీ కాగితాలు మా దగ్గర వున్నాయి, మేము చెబితేనే డబ్బులు పడతాయి బెదిరిస్తున్నారన్నారు. తాము చెప్పినట్లు వినకపోతే అమ్మఒడి, చేయూత, స్కాలర్‌షిప్‌లు రావని గ్రామాలలో వాలంటీర్లు బెదిరిస్తున్నారన్నారు. అధికార పార్టీ నాయకులు వాలంటీర్లకు తాయిలాలు ఇస్తూ చీరలు, డబ్బులు ఇచ్చి సన్మానాలు చేస్తున్నారన్నారు. వాలంటీర్లు దళిత, గిరిజన వాడలలో రాజకీయాలు చేసినా, యానాదులను బెదిరించినా జైలు పాలవుతారని ఆయన హెచ్చరించారు. బెయిల్ కూడా రాదన్నారు. మీకిచ్చే 5 వేల రూపాయలకు తోడు 5 లక్షల రూపాయలు ఖర్చవుతుందని హెచ్చరించారు. మీ కుటుంబాలు విచ్చినమౌతాయన్నారు. వాలంటీర్లుగా ఉద్యోగాల కోసం ప్రయత్నం చేయాలి కానీ వాలంటీర్ పెద్ద పదవి కాదని తెలిపారు. వాలంటీర్ల మీ పరిధిలో మీరు వుండాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు, న్యాయవాది మల్లి హెచ్చరికలు చేశారు. ఈ సమావేశంలో జరుగుమల్లి విజయరత్నం, చౌటూరి లక్ష్మయ్య, ముక్కు మోహన్‌రావు, కంకణాల ఏడుకొండలు, జెడ్డా వాసు, సిహెచ్ జనార్దన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరులో ఇళ్ళ పట్టాల రిజిస్ట్రేషన్ల పత్రాలు అందజేత



**అల్లూరు, మార్చి 15 ప్రభాతవార్త :** అల్లూరు సచివాలయం వన్ పరిధిలో ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ల పత్రాలను లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమాన్ని వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గతంలో జగనన్న ఇళ్ల పట్టాలను అందజేసిన లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను ఈ రోజు అందజేశారు. నీలం సాయికుమార్, సచివాలయం పంచాయతీ సెక్రటరీ వరప్రసాద్, స్థానిక వైసిపి నాయకులు ఉస్మాన్ షరీఫ్, బత్తల సుధాకర్, నిమ్మల రమేష్‌లు రిజిస్ట్రేషన్లు అందజేశారు.

## డ్రైనేజీ నిర్మాణానికి శంఖుస్థాపన



**వింజమూరు, మార్చి15, ప్రభాతవార్త :** వింజమూరు ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయంలో గ్రంథాలయం నుండి గంగమిట్ట వరకు సుమారు 40లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న డ్రైనేజీ పనులకు ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈసందర్భంగా మేకపాటి మాట్లాడుతూ వింజమూరు పట్టణంలో పలు చోట్ల డ్రైనేజీ సమస్య ఉన్నందున స్థానిక నేతల అభ్యర్థన మేరకు జాతీయ ఉపాదిహామీ పథకం ద్వారా 30లక్షలు, ఎంపిపి నిధులు 15లక్షలతో డ్రైనేజీనిర్మాణం జరుగుతుందన్నారు. ఈకాలువ నిర్మాణం పూర్తయితే మురుగునీరు సక్రమంగా వెళ్ళి దోమల బెడద తప్పుతుందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకోవాలని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధే అజెండాగా తాను గెలుపొందిన తర్వాత నియోజకవర్గంల ఓని ప్రతి మండల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, వైసిపి నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, సర్పంచ్ నల్లగొండ్ల సృజన, సెంట్రల్‌బ్యాంక్ డైరెక్టర్ మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, ఉదయగిరి ఎఎంసి మాజీ చైర్మెన్ అహమ్మదాలి, నజీర్, భోరెడ్డి గంగాధర్‌రెడ్డి, సూరం వెంకటేశ్వర్‌రెడ్డి, మిడదాల రాజారెడ్డి, వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి అంకినపల్లి నర్సింహారెడ్డి, బసిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మద్దూరు గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు



**వింజమూరు, మార్చి15, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం సర్పంచ్‌నల్లగొండ్ల సృజన శంఖుస్థాపనలు చేశారు. 5వ సచివాలయ సమీపంలో సిసిరోడ్డు నిర్మాణం పనులకు , నేతాజీ వికాస్ కళాశాల ప్రాంతంలో డ్రైన్ నిర్మాణం, విరాట్‌నగర్‌లో డ్రైన్ నిర్మాణం పనులకు శంఖుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీలో పలుచోట్ల అభివృద్ధి పనులకు తగినన్ని నిధులను కేటాయించి త్వరితగతిన పనులు ప్రారంభించి పనులు పూర్తిచేస్తామన్నారు. అసౌకర్యంగా ప్రాంతాల్లో సిసిరోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు పూర్తిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, సూరం వెంకటేశ్వర్లురెడ్డి, ఎం.రాజారెడ్డి , ఎన్.రాయుడు, పల్లా మధు తదితరులు పాల్గొన్నారు.

## ఊటుకూరు పంచాయతీలో సిసిరోడ్లకు శంఖుస్థాపన



**వింజమూరు, మార్చి15, ప్రభాతవార్త :** మండలంలోని ఊటుకూరు పంచాయతీ పరిధిలోని తక్కెళ్ళపాడు, ఊటుకూరులో సిసి రోడ్డు పనులకు సర్పంచ్ రొడ్డా వెంగమ్మ శంఖుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పంచాయతీ పరిధిలో ఆగిన పనులకు 22లక్షల రూపాయల నిధులతో రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఊటుకూరు పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటును అందించడంతో పంచాయతీ ని అన్నిరకాలుగా అభివృద్ధిపరచడంలో ముందున్నామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు రొడ్డా కొండయ్య, ఎంపిటిసి సభ్యులు గవ్వల మల్లిఖార్జున, వైసిపినాయకులు కొండపల్లి రమేష్‌నాయుడు, మద్దూరు చంద్రశేఖర్‌రెడ్డి, ఎనిమిరెడ్డి కొండలరావ్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ పౌష్టికాహారంపై అవగాహన



**సైదాపురం, మార్చి 15, ప్రభాతవార్త :** రాపూరు ఐసీడీఎస్ ప్రాజెక్టుకు సంబంధించి చాగణం సెక్టార్ పరిధిలో ఉన్న చీకవోలు గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఇచ్చే సంపూర్ణ పౌష్టికాహారంపై అంగన్‌వాడీ కార్యకర్తలు తల్లులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధే



**వింజమూరు, మార్చి15, ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే మేకపాటి కుటుంబ సభ్యుల లక్ష్యమని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వింజమూరు లో జరుగుతున్న ఉపాదిహామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలకు కనీస వేతనం అందేలా టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పనిచేయించి ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పైసా కూలీల అకౌంట్లలో చేరేలా అధికారులు చూడాలన్నారు. ప్రస్తుతం ఎండాకా లంలో కూలీల సమయాన్ని తగ్గించి వేతనం పెంచేలా చూస్తామన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీ టిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, సెంట్రల్‌బ్యాంక్ డైరెక్టర్ మద్దూ రు లక్ష్మీప్ర సాద్‌రెడ్డి, సొసైటీ చైర్మెన్ మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, మద్దూరు బాలకృష్ణారెడ్డి, కర్నాటి రామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిరుదాన్యాలతోనే ఆరోగ్యం



**ముత్తుకూరు, మార్చి15, ప్రభాతవార్త :** చిరుదాన్యాలతోనే ఆరోగ్యం పుష్కలంగా ఉంటుందని అంగన్వాడీ సూపర్వైజర్ ఎ.సుబ్బమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని పోలంరాజుగుంట, దమ్మాయపాలెంకు సంబంధించి పోషకపక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బమ్మ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల ద్వారా బాలింతలకు, గర్భవతులకు, పిల్లలకు, కిషోర బాలలకు పోషకవిలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తున్నాయన్నారు. చిరుధాన్యాలైన జొన్నలు, సజ్జలు, రాగులువంటి వాటిలో పోషక విలువలు అధికంగా ఉంటాయన్నారు. అంగన్వాడీలు ఇచ్చే గుడ్లు, పాలు, గర్భవతులు, బాలింతలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు మల్లేశ్వరి, టి.రమాదేవి, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే వైసీపీ పాలనకు శ్రీరామరక్ష



**ముత్తుకూరు, మార్చి15, ప్రభాతవార్త :** సంక్షేమ పథకాలే వైసీపీకి శ్రీరామరక్ష అని మండల వైకాపా ఎంపీపీ గండవరం సుగుణ అన్నారు. శుక్రవారం మండలంలోని బోడిసామి కండ్రిగ గ్రామంలో జగన్మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఇంటింటి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలన వల్ల ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చా రన్నారు. సచివాలయ వ్యవస్థ ఒక చారిత్రాత్మక వ్యవస్థ అన్నారు. సచివాలయ వ్యవస్థను ఆదర్శంగా తీసుకుని కొన్ని రాష్ట్రాలు కూడా ఇదే పద్ధతిని అవలంభిస్తున్నారన్నారు. ముత్తుకూరు మండలంలో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపామన్నారు. టిడిపి నాయకులు ఎన్ని అవాక్కులు, చవాక్కులు పలికినా రాబోయేది మరలా వైసీపీనే అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఆమెవెంట కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

**అనంతసాగరం, మార్చి15, ప్రభాతవార్త :** ఎపి వైసిపి టీచర్ అసోసియేషన్ కు ప్రభుత్వ గుర్తింపు జిఒ జారీచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి రాష్ట్ర వైసిపి టిఎ సెక్రటరీ మెట్టుకూరు సుబ్బారెడ్డి ,ఉపాధ్యక్షులు సత్యాల దానియేలు, మండల అధ్యక్షురాలు నీరుకట్టు శ్రీలత ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా 2011 లో స్థాపించిన వైసిపి టీచర్స్ అసోసియేషన్ సంఘానికి గుర్తింపు కోసం ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి కృషి చేశారని ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలపై వైసిపి టిఎ కృషి చేస్తుందన్నారు.

## ఆదిత్యా ఇండియన్ గ్యాస్‌లో విచ్చలవిడి బ్లాక్‌మార్కెట్



**ముత్తుకూరు, మార్చి15, ప్రభాతవార్త :** ముత్తుకూరు మండలంలోని ఆదిత్యా ఇండియన్ గ్యాస్‌లో బ్లాక్‌మార్కెట్ వెంటనే అరికట్టాలని బిజెపి మండల అధ్యక్షుడు సంపత్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఆదిత్యా ఇండియన్ గ్యాస్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిత్యా ఇండియన్ గ్యాస్ కోసం కార్యాలయానికి వెళితే సమాదానం చెప్పకుండా దాటవేస్తున్నారన్నారు. బుక్‌చేసిన గ్యాస్‌ను రవాణా చేసే వారు అశ్రద్ధ వహిస్తున్నారని, గ్యాస్ డెలివరీచేసేటప్పుడు అధికమొత్తాల్లో వసూలు చేస్తున్నారని, కొన్ని సిలెండర్లు బ్లాక్‌మార్కెట్‌కు తరలించి 1000నుండి 1200వరకు అమ్మకాలు జరుగుతున్నాయని, నరేంద్ర మోధీ పేదలకు అందించే గ్యాస్ ఇలా చేయడం ఎంతవరకు సమంజసమని, గతంలో గ్యాస్ కావాలంటే అప్పటికప్పుడే ఏర్పాటు చేసేవారని, ఇప్పుడు 3నెలలు అయినా గ్యాస్ అందజేయడంలేదని ఆయన అన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందిచి అధికచార్జీలు వసూలు చేస్తున్నవారిపైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే విధంగా మరళా కొనసాగితే పైస్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈపూరు శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## కరుణామయి వైద్యసేవలను సద్వినియోగం చేసుకోండి




**చెన్నారెడ్డిపల్లి(పొదలకూరు), మార్చి15 ప్రభాతవార్త :** పెంచలకోనలోని శ్రీ మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమ వ్యవస్థాపకురాలు భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవిపేదలకు అందిస్తున్న వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని రాపూరు మండలం పులిగిలపాడు గ్రామంలోనిశ్రీ కరుణామయి ఉచిత వైద్యశాల నిర్వాహకులు పులిపాటి విజయ్ భరత్ కోరారు. శుక్రవారం పొదలకూరు మండలం లోని చెన్నారెడ్డిపల్లిలో శ్రీ కరుణామయి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పలువురు నిపుణులైనవైద్యులు పాల్గొని రోగులకు మందులు పంపిణీ చేశారు. విద్యార్థులకు దంత వైద్యులు డాక్టర్ మురళీ దంత పరిక్షలను నిర్వహించి వారికి పేస్టులు, టూత్ బ్రష్‌లు అందజేశారు. ఈ శిబిరంలో 400 మంది రోగులకు వైద్య పరిక్షలను నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఇందులో 40 మందికి కంటి ఆపరేషన్‌లు అవసరమని గుర్తించినట్లు తెలిపారు. ఈ వైద్యశిబిరంలో సాధరణ వైద్యులు డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ జండల్ సజారీ, డాక్టర్ అన్వేష్, ఎముకలు, కీళ్ల నిపుణులు డాక్టర్ నిఖిల్, దంత వైద్యులు డాక్టర్ మురళీ, కంటి వైద్యులు డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, కరుణామయి ఆసుపత్రి ఎఓ శేషయ్య, తదితరులున్నారు.

## గర్భిణీలకు అంగన్‌వాడీ కేంద్రాలలో మంచి పౌష్టికాహారం

**రాపూరు, మార్చి15 ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణీలకు మంచి పౌష్టికాహారం అందిస్తున్న ఐసిడిఎస్ రాపూరు సెక్టార్‌సూపర్‌వైజర్ శారదా దేవి తెలిపారు. శుక్రవారం రాపూరు అరుంధ తీయవాడ, హరిజనవాడ అంగన్‌వాడీ కేంద్రంలో సిడిపిఓసునంద ఆదేశాల మేరకు పోషణ ఫక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కార్యక్రమానికివిచ్చేసిన గర్భవతులకు, బాలింతలకు, చిన్నారుల తల్లితండ్రులకు పౌష్టికాహార అవస్యకతను వివరించారు. అనంతరంపలు రకాలైన పోషక విలువలు కలిగిన ఆహార పదర్ధాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రకార్యకర్తలు, సహాయకురాలు, అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని గర్భవతులు, బాలింతలు, చిన్నారుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## మంచి పౌష్టికాహారం ద్వారా..మంచి ఆరోగ్యం



**వెలుగోను(రాపూరు), మార్చి15 ప్రభాతవార్త :** మంచి పౌష్టికాహాం తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యం లభిస్తుందని గోనుపల్లి సెక్టార్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌రాజ్యలక్ష్మి తెలిపారు. శుక్రవారం రాపూరు మండలంలోని గోనుపల్లి సెక్టార్ పరిధిలోని వెలుగోను అంగన్‌వాడీ కేంద్రంమీని అంగన్‌వాడీ కేంద్రంలో లో సిడిపిఓ సునంద ఆదేశాల మేరకు పోషన ఫక్వాడా కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్నితీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా వుండవచ్చన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు, గర్భవతులకు, బాలింతలకు మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగాపలు రకాలైన ఆహార పధార్ధాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వడీ కార్యకర్తలు, సహాయకులు, అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని గర్భవతులు, బాలింతలు, చిన్నారుల తల్లితండ్రులు పాల్గోన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలలో మంచి పౌష్టికాహారం



**సెల్లటూరు(రాపూరు), మార్చి15 ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాలలో మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని చిన్నారులకు, గర్భవతులకు, బాలింతలకుఅందిస్తున్నట్లు వేపినాపి సెక్టార్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సౌజన్య తెలిపారు. శుక్రవారం రాపూరు మండలంలోనిసెల్లటూరు అరుందతీయవాడలోని అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు, గర్భవతులకు, బాలింతలకు, అంగన్‌వాడీ కేంద్రాలలో ఎన్నో పోషక విలువలు కలిగినఆహారాన్ని ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గర్భవతి, బాలింత ఈ ఆహారాన్ని తీసుకోని ఆరోగ్యంగావుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు సుజాత, చందన, సరస్వతి, ఆరోగ్య కార్యకర్తఎ. శిరీష, అంగన్‌వాడీ సహాయకులు, బాలింతలు, గర్భవతులుపాల్గోన్నారు.

## శ్రీకోటేశ్వర విద్యాలయంలో సరస్వతీపూజ



**చేజర్ల మార్చి 15 ప్రభాతవార్త :** చేజర్ల మండలం ఆదూరుపల్లి గ్రామంలో ఉన్న శ్రీకోటేశ్వర విద్యాలయంలో శుక్రవారం భక్తి శ్రద్దలతో సరస్వతీ పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు సరస్వతీ పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతు సమాజంలో మనిషికి విలువ, గుర్తింపు గౌరవాన్ని ఇచ్చేది చదువు మాత్రమేనని అన్నారు. విద్యార్థులందరు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడికి గురి కాకుండా ,భయాందోళన చెందకుండా పరీక్షలు వ్రాయాలని విద్యార్థులకు సూచించారు. అలాగే విద్యార్థులందరు ఉపాధ్యాయని, ఉపాధ్యాయుల ఆశీర్వదం తీసుకున్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ కె.లక్ష్మీనరసారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గృహ సందర్శన



**బుచ్చి మార్చి 15 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం హెచ్‌డబ్ల్యూ, ఎస్‌సి కాలనీ ప్రాంతంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గృహ సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సూపర్‌వైజర్ శకుంతల పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఆశావర్కర్, ఎఎన్‌ఎం, అంగన్‌వాడీ కార్యకర్త గృహ సందర్శన ద్వారా రక్తహీనతకు గురైన గర్భవతులను, బరువు తగ్గిన పిల్లల్ని గుర్తించి వారి అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. అలాంటి ప్రభుత్వం ద్వారా అందే పౌష్టికాహారం, వైద్యసేవల గురించి పూర్తి స్థాయిలో తెలియజేయడం జరిగిందని ఆమె చెప్పారు. ఈకార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్, ఎఎన్‌ఎం, ఆశావర్కర్ తదితరులు పాల్గోన్నారు.

## బిట్రగుంట స్టేషన్‌కు నూతన ఎస్ఐగా బోజ్యానాయక్



**బిట్రగుంట, మార్చి 15 ప్రభాతవార్త** బిట్రగుంట పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్ఐగా శుక్రవారం బోజ్యా నాయక్ నియమితులయ్యారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ శేఖర్‌బాబు పదోన్నతిపై బదిలీ కావడంతో నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్ నుండి బిట్రగుంటకు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు.

## పాఠశాలలో మజ్జిగ చలివేంద్రాలు



**బిట్రగుంట, మార్చి 15 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంట, పాతబిట్రగుంట, కడనూతల ప్రాథమిక పాఠశాలలో బెంగుళూరుకు చెందిన పారిశ్రామికవేత్త సంజయ్ రవికొండ దాతృత్వంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఎంఇవోలుపి.ఎల్.నరసింహరావు, యం.జయమ్మలు శుక్రవారం ప్రారంభించారు. వేసవిలో విద్యార్థుల దాహార్తిని తట్టుకునేందుకు గత 25 సంవత్సరాలుగా మండల సరస్వతి నమస్తుధ్యం యం.వి.ప్రసాదరావు ప్రోత్సాహంతో దాత వీటిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.పాతబిట్రగుంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.కనకరావు, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇల్లుకాలి నష్టపోయిన వీర మహిళకు 20 వేలు సహాయం చేసిన అళహరి



**కావలి రూరల్, మార్చి 15 ప్రభాతవార్త** కావలి పట్టణానికి చెందిన జనసేన పార్టీ వీరమహిళ షేక్ గౌసున్నీషాబేగం ఇల్లు విద్యుత్ షాట్‌సర్క్యూట్ కారణంగా కాలి బూడిద కావడంతో జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ 20 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి సామానులు అందజేశారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ ఇల్లు కాలిపోయి ఎంతో ఇబ్బందులు పడుతున్న షేక్ గౌసున్నీషా సచివాలయం, ఆర్డీవోని కలిసినా ప్రభుత్వపరంగా ఎటువంటి సాయం అందలేదని తెలిపారు. పూరి గుడిసె అయితే ప్రభుత్వ సాయం అందజేసేవారమని చెప్పడం బాధాకరమన్నారు. శ్లాబ్ ఇల్లు వున్నంత మాత్రాన వారందరు ధనికులు అనే విధంగా ప్రభుత్వం సాయం నిరాకరించడం దారుణమన్నారు. ప్రభుత్వం నుండి ఎటువంటి సాయం అందలేదని తనవంతుగా సహాయం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

## ప్రశాంతిరెడ్డికి జనసేన నేతలు అభినందనలు



**నెల్లూరు మార్చి 15, ప్రభాతవార్త-వైద్యం** కోవూరు నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలతో, జనసేన కోవూరు సమన్వయకర్త గుడి హరి ఆధ్వర్యంలో వీపిఆర్ నివాసానికి చేరుకుని, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి పూలబొక్కేలని అందచేసి అభినందనలు తెలిపారు. మిమ్మల్ని అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన కోవూరు ఇన్‌చార్జ్ చప్పిడి శ్రీనివాసులురెడ్డి, జనసేన జిల్లా కార్యదర్శి గులాం మన్సూర్‌బాషా, జనసేన కోవూరు మండల అధ్యక్షుడు షేక్ అల్తాఫ్, జిల్లా ఐటీ వింగ్ హెడ్ శివకృష్ణ, మండల కన్వీనర్ డి మాధవ్, కొడవలూరు మండల జనసేన కన్వీనర్ సూలంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ అరాచకాలకు కాలం చెల్లింది



**నెల్లూరు మార్చి 15, ప్రభాతవార్త-వైద్యం** వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలపై అరాచకాలు పెరిగిపోయాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ తెలిపాడు. శుక్రవారం రూరల్ నియోజకవర్గ పరిధిలోని 25వ డివిజను, బుజబుజనెల్లూరులో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమాన్ని మాతంగి నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి ఎమ్మెల్యే గెలుపుకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి, రానున్న ఎన్నికల్లో రూరల్ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న, టీడీపీ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరాడు. ఈ కార్యక్రమంలో కొత్త చిన్నఆంజనేయులు, మోటిపల్లి బాలకృష్ణయాదవ్, షేక్ సిద్ధయ్య, ఎంఎస్ నాయుడు, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మళ్ళీ సుబ్బరాయుడు, వల్లూరు మహేష్, షేక్ పర్వీన్, సురేంద్ర, షేక్ సునాని, షేక్ సుభాని, షేక్ మునీర్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## టీడీపీ వైపు ప్రజల చూపు



**నెల్లూరు మార్చి 15, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్ర ప్రజలంతా తెలుగుదేశం పార్టీ వైపు చూసున్నారని తెలుగుదేశం పార్టీ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపాడు. శుక్రవారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 18, 33వ డివిజనులకు చెందిన పలువురు నాయకులు వారి స్నేహితులతో కలిసి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ 57శాతం ఓటంగ్‌తో టీడీపీ 161 సీట్లు కైవసం చేసుకోనుందన్నాడు. ప్రస్తుతం ప్రజలంతా వైసీపీని ఇంటికి సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. నెల్లూరు మురళీనాయుడు. మన్నెం పెంచలనాయుడు, వనజారెడ్డి, పెనాక శ్రీనివాసులురెడ్డి, పవన్‌రెడ్డి, లక్ష్మయ్య, కొల్లి పవన్‌కుమార్‌రెడ్డి, మీరా, నారాయణరెడ్డి, జాఫర్‌ఖాన్, కోదండం, రాజేష్‌చౌదరి, గుడ్డేటి శ్రీనివాసులు, రత్నం, గాలి సామ్యూల్, చెంచురెడ్డి, తులసి, మురగ, అశోక్, అరవ నవీన్, మెట్టు క్రాంతి, రూపక్‌పరదేశి, వరదయ్య, నాసిన శ్రీనివాసులు, దాసరి వాసు, భాస్కర్, అలీ పాల్గొన్నారు.

## నగర, రూరల్‌లలో పలుచోట్ల విద్యుత్ నిలిపివేత

**నెల్లూరు మార్చి 15, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుగంగ సబ్‌స్టేషన్ 33/11 కెవి మరమ్మత్తుల కారణంగా ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఏవికే ఏస్టేట్, శాంతినగర్, డైకస్‌రోడ్డు, జెకే కాలనీ, చాణక్యపురి, ఎన్‌బిటి కాలనీ, శివాజీనగర్, వీఎంఆర్ నగర్, 33/11 కెవి సబ్‌స్టేషన్ పరిధిలోని ఉస్మాన్‌సాహెబ్‌పేట ఫీడర్‌లో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉస్మాన్‌సాహెబ్‌పేట, పుట్టవీధి, స్వర్ణహైట్స్, రామచంద్రపురం, సాయిదీవెన అపార్టుమెంటు తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు నెల్లూరు టౌన్ డివిజను ఆపరేటివ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## జీజీహెచ్‌కి 20 వీల్‌ఛైర్‌ల వితరణ



**నెల్లూరు మార్చి 15, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని దర్గామిట్టలో ఉన్న సర్వజన ప్రభుత్వ పెద్దాసుపత్రికి 10మంది స్నేహితులు కలిసి రూ. లక్షకు పైగా విలువైన 20 వీల్‌ఛైర్‌లను వితరణ చేశారు. వీటిని శుక్రవారం పెద్దాసుపత్రి, మెడికల్ కళాశాల అభివృద్ధి కమిటీ కోఆర్డినేటర్ కాకుటూరి లక్ష్మీసునంద చేతుల మీదుగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధానాయక్‌కి అందించారు. ఈ సందర్భంగా లక్ష్మీసునంద మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలున్నాయన్నారు. అయితే వీల్‌ఛైర్‌లు వాడకం ఎక్కువగా ఉన్నందువల్ల, అవి మరమ్మత్తులకు గురి అయ్యాయన్నారు. ఈ పరిస్థితిని తాను వివరించగా కోట జనార్ధన్‌రెడ్డి, మంతు వెంకటేశ్వరరెడ్డి, కె ప్రసాద్‌రెడ్డి, ఎం వేణు, పి మురళీకృష్ణారెడ్డి, ఎస్ సతీష్, సీహెచ్ దిలీప్‌కుమార్, ఒ మురళి, కె సురేష్, ఎండీఆర్‌రెడ్డి తదితర మిత్ర బృందం తక్షణమే స్పందించి వీల్‌ఛైర్‌లను అందించడం సంతోషకరమని తెలిపారు. దాతలు మాట్లాడుతూ కోఆర్డినేటర్ లక్ష్మీసునంద రోగులకు చేస్తున్న సర్వీస్‌ని దృష్టిలో ఉంచుకుని అత్యవసరం కింద తాము 20వీల్‌ఛైర్‌లను అందించామన్నారు. త్వరలోనే మరింత సాయం రోగులకు కోసం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధానాయక్, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నరేంద్ర, డాక్టర్ కళారాణి, డాక్టర్ మస్తాన్‌బాష, డాక్టర్ గంగాధర్, నర్సింగ్ సూపరింటెండెంట్ గిరిజ తదితరులు పాల్గొన్నారు.

## కోవూరులో పోలీసు కవాతు



**కోవూరు, మార్చి 15 ప్రభాతవార్త** : త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి కోవూరు మండలంలోని ప్రధాన గ్రామాల్లో కోవూరు సీఐ శ్రీనివాసరావు పర్యవేక్షణలో సీఆర్‌పీఎఫ్ జవాన్‌లు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా కోవూరు సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ రానున్న ఎన్నికలకు సంబంధించి గ్రామాల్లోని ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు వేయాలన్నారు. ఈ సందర్భంగా లేగుంటపాడు , వేగూరు, ఇనమడుగు, తదితర గ్రామాల్లో కూడా సీఆర్‌పీఎఫ్ జవాన్‌లు కవాతు నిర్వహించి ప్రజల్లో ధైర్యాన్ని కలుగజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీ హేమలత, కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## గీతాంజలిచే ఇనుప బారికేడ్‌లు వితరణ



కోవూరు, మార్చి 15 ప్రభాతవార్త : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం కోవూరు పోలీసులు రహదారి భద్రతకు ఉపయోగించే ఐదు ఇనుప బారికేడ్‌లను కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి ఎన్. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ట్రాఫిక్ నియంత్రణకు గానూ ఈ 5 ఇనుప బారికేడ్‌లను కోవూరు పోలీస్‌స్టేషన్‌కు వితరణగా అందజేసినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఇప్పటికే తమ కళాశాల ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్, తదితరులు ఉన్నారు.

## మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్న చెత్త బుట్టలు



**కోవూరు, మార్చి 15 ప్రభాతవార్త** : కోవూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు, సచివాలయాలకు సంబంధించి 1000 చెత్త బుట్టలు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నాయి. గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత, దీంతో పాటు చెత్తను కాలువల్లో ఎక్కడంటే అక్కడ పడవేయకుండా ఈ చెత్త బుట్టల ద్వారా గ్రీన్ అం బాసిడర్లకు అందజేసేందుకు ఇవి కార్యాలయానికి చేరుకున్నాయి.

## ఉలవపాడు డిగ్రీ కళాశాలలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం




ఉలవపాడు, మార్చి 15, ప్రభాతవార్త ఉలవపాడు జీవీఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ జీఎల్ సుధారాణి అధ్యక్షతన వాణిజ్య శాస్త్ర కన్స్యూమర్ క్లబ్ మరియు అర్థశాస్త్ర విభాగంపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ వినియోగదారులు తాము కొనుగోలు చేసే మరియు సేవల యొక్క నాణ్యత, పరిమాణం మరియు ధర మొదలగు వాటి విషయాలలో స్పృహ కలిగి ఉండాలని సూచించారు. వినియోగదారుల హక్కులకు భంగం వాటిల్లినప్పుడు చట్ట ప్రకారం ఏ విధంగా పరిహారం పొందాలి మున్నగు విషయాలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశాంతిరెడ్డి భారీమెజార్టీతో గెలిపిస్తాం



**నెల్లూరు మార్చి 15, ప్రభాతవార్త-వైద్యం** టీడీపీ కోవూరు నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని కోవూరు నియోజకవర్గ నేతలు, జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముఖ్య నేతలు, నగరంలోని మాగుంటలే అవుట్‌లో ఉన్న వీపిఆర్ నివా సానికి చేరుకుని ఆమెని అభినం దనలతో ముంచెత్తెఆరు. ఈ సందర్భంగా నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు నియోజకవర్గ అభ్యర్థి ప్రశాంతిరెడ్డిలని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. దాని కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేస్తారని వెంకటేశ్వర్లురెడ్డి స్పష్టంచేశాడు. కోవూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో వీపిఆర్ నివాసం కిటకిటలాడింది.

## మన్నేటిని కలిసిన జనసైనికులు



**ఉదయగిరి, మార్చి15, ప్రభాతవార్త** ఎన్నికల సందర్భంగా జనసేన, టిడిపి, బిజెపి, పార్టీ నాయకుల్ని కలిసికట్టుగా పనిచేయాలని ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్‌ని గెలిపించుకునే బాద్యత మన అందరిదని జనసేన పార్టీ నాయకులకు వాళ్లకి వివరించారు. ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం రావాలని, ఎన్ని ఇబ్బందులు ఉన్నా కాకర్ల సురేష్‌ను గెలిపించి తీరుతామని మాజీ ఏఎమ్‌సీ చైర్మన్ మన్నేటి వెంకట్‌రెడ్డి మీడియాతో మాటాడారు. ఇందులో భాగంగా జనసేన నాయకులు, నిమ్మలపల్లి, రామచైతన్య, జలదంకి, జనసేన పార్టీ నాయకులు, కమితం శ్రీను, వింజమూరు మండల అధ్యక్షులు బండారు లక్ష్మీనారాయణ, కలిగిరి మండల అధ్యక్షుడు దుంపలగడ్డ రవికుమార్, దుత్తూరు మండల అధ్యక్షుడు మానం నిఖిల్, జనసేన యువ నాయకులు పాల్గొన్నారు.

## జెండాదిబ్బ గ్రామంలో సూపర్ సిక్స్ టిడిపి నేతల ప్రచారం



**సంగం మార్చి 15 ప్రభాతవార్త** సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలో తెలుగుదేశం నాయకులు సూపర్ సిక్స్, బాబుషూరిటి -భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజి జిల్లా కార్యదర్శి బాణా శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు పార్లమెంట్ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి జడపల్లి దయాక ర్‌గౌడ్, గ్రామనాయకులు గువ్వాడి వేణుబాబు, ఖుద్దుస్, ఖాసీం, పెంచలయ్య, కిషోర్, జనసేన నాయకులు రహమత్ ఇంటింటికి తిరిగి చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ గురించి వివరించారు. ఆత్మకూరు నియోజకర్గం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిని మంచి మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజల్ని కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## కార్యకర్తల శ్రేయస్సుకు కృషి చేస్తా...



**వరికుంటపాడు, మార్చి 15, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ కోసం కష్ట పడ్డ ప్రతి కార్యకర్త శ్రేయస్సు కోసం కృషి చేస్తానని, కార్యకర్తల ను ఇబ్బందలకు గురి చేసి వైకాపా నేతల లెక్కలు సరి చేస్తానని టీడీపీ, జనసేన, బిజెపి ఉదయగిరి నియోజకవర్గ అభ్యర్థి కాకర్ల సురేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల పార్టీ కన్వీనర్ చంద్రా మధుసూధన్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశం, కాకర్ల సురేష్ పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న కాకర్ల సురేష్ కు నేతలు, కార్యకర్తలు పూల వర్షం కురిపిస్తు, టపాసుల మోతల మధ్య ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపన నుండి పార్టీ కి కార్యకర్తలే పట్టు కొమ్మలు అని, వారి అభివృద్ధి కోసం పాటు పడతానన్నారు. ఈ 5 సంవత్సరాల వైకాపా అరచకపాలనలో టీడీపీ కార్యకర్తలను అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేశారనీ, వారందరి లెక్కలు సరి చేస్తానని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వైకాపా అరచకపాలనకు ప్రజలు చరమగీతం పాడాలనీ, ఓటు ద్వారానే అది సాధ్యంమవుతుం దనీ, కాబట్టి ప్రతి కార్యకర్త టీడీపీ గెలుపు కోసం కష్ట పడాలని సూచించారు. ఉదయగిరి నియోజకవర్గంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక రకాల సేవలందించాననీ, కానీ వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఏ ఒక్కరికైనా చిన్న సహాయం చేశారా ?అని ప్రశ్నించారు. తనను విమర్శించడం సిగ్గు చేటు అన్నారు. అనంతరం టి.కొండారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ యేనుగు వెంకటేశ్వర్లు రెడ్డి కి టీడీపీ కండువ కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. అలాగే వివిధ గ్రామాల నుండి వైకాపా నుండి వచ్చిన తెలుగుదేశం కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమములో టీడీపీ నేతలు చంద్రా ఉమామహేశ్వరరావు, పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్, ముజ్జే లక్ష్మినారాయణ, చంద్రా వెంకయ్య, పేరం సుధాకర్ రెడ్డి, నాదెండ్ల రాజా, తెల్లగొర్ల వెంకటయ్య, మానం కొండలరావు వివిధ గ్రామాల నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేకపాటి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**వరికుంటపాడు, మార్చి 15, ప్రభాతవార్త** : ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గణేశ్వరాపురనం సచివాలయం పరిధిలో పలు అభివృద్ధి పనులకు సర్పంచ్ వడ్లపల్లి తిరుపతయ్య, వైకాపా సీనియర్ నాయకులు బాదం వెంకటనారాయణరెడ్డిలు శంకుస్థాపన చేశారు. శుక్రవారం గణేశ్వరాపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం నిధులు 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్లకు టెంకాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. అదే పంచాయతీ లోని రామదేవులపాడులో 10 లక్షల రూపా యలతో, నారసింహాపురం గ్రామంలో 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్లను నిర్మిస్తున్నట్లు బాదం వెంకటనా ం యణరెడ్డి తెలిపారు. ఇప్పటికే గ్రామంలో కోట్ల రూపాయలతో సచివాలయం, రైతుభరోసా కేంద్రం, హెల్త్ సెంటర్ ను వైకాపా ప్రభుత్వంలో నిర్మించామనీ, అలాగే నాడు నేడు పనులు ద్వారా పాఠశాలలో మౌళికవ సతులు కల్పించామనీ ఆయన తెలిపారు వార్డు మెంబర్‌లు సింగంరెడ్డి సుబ్బ రాయుడు, సింగంరెడ్డి నాగిరెడ్డి, బాదం నాగేంద్రమ్మ, నేతలు బొనముక్కల నాగిరెడ్డి , పేరం లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపాతోనే గ్రామాలు అభివృద్ధి



వరికుంటపాడు, మార్చి 15, ప్రభాతవార్త : వైకాపా ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ద్వారా ప్రతి పల్లె అభివృద్ధి చెందుతుందనీ కాంచెరువు గ్రామ సర్పంచ్ మందలపు మల్లీశ్వరి అన్నారు. శుక్రవారం కాంచెరువు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా మంజూరైన 17 లక్షల రూపాయలతో ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, ఎస్టీ కాలనీలలో, గ్రామంలోని ప్రధాన వీధిలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి సర్పంచ్ మందల పు మల్లీశ్వరి, సచివాలయ ఉద్యోగులు కలిసి టెంకాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యాక్రమములో గ్రామంలో పర్యటించినప్పుడు ప్రజలు సీసీ రోడ్లు కావాలనీ అడగడంతో స్పందించిన మేకపాటి వెంటనే నిధులను మంజూరు చేయించారనీ, అడిగిన వెంటనే ప్రజల సమస్యలకు పరిష్కారం చూపిన మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి, ఆయన తనయుడు యువనేత మేకపాటి అభినవ్ రెడ్డి కి కాంచెరువు గ్రామ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

**గువ్వాడిలో :** కాంచెరువు సచివాలయ పరిధిలోని గువ్వాడి ఎస్సీ కాలనీలో గడప గడప కు మన ప్రభుత్వం నిధులతో వేస్తున్న అంతర్గత రోడ్లలో సీసీ రోడ్ల నిర్మాణాలకు సర్పంచ్ శేషం నాగభూషణం శంకుస్థాపన చేశారు. త్వరితి గతిని ఈ నిర్మాణాలు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.

## బుర్రా మధుసూదన్‌యాదవ్‌ను కలిసిన వైఎస్సార్ సీపీ నాయకులు

ఉలవపాడు, మార్చి 15, ప్రభాతవార్త కందుకూరు నియోజకవర్గ సమన్వయకర్త బుర్రా మధుసూదన్‌యాదవ్‌ను ఉలవపాడు మండల వైఎస్సార్‌సీపీ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కందుకూరులో పార్టీ కార్యాలయం ఓపెనింగ్ సందర్భంగా ఆయనను కలవడం జరిగింది. ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్‌యాదవ్ మాట్లాడుతూ తన గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థిని కలిసిన వారిలో ఉలవపాడు మండల అధ్యక్షులు నున్నం పోతురాజు, కేశవరపు జాలిరెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, మల్లవరపు సుబ్బారెడ్డి, అమ్మనబోలు బ్రహ్మయ్య, వెలిచర్ల చంద్రశేఖర్, వెలిచర్ల ధనకోటి, ఎంపీటీసీ మాధవ, వెంకారెడ్డి, రసూల్, కోటు మురళి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోని వర్గాలను.. వేమిరెడ్డి ఏకం చేసేనా ?



**కోవూరు, మార్చి 15 ప్రభాతవార్త :** సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కోవూరు తెలుగుదేశంలో అభ్యర్థి మార్పు విషయం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో నిరుత్సాహాన్ని కలుగజేశాయి. గత రెండు సంవత్సరాలుగా పార్టీ యువనేత, జాతీయ కార్యదర్శి లోకేష్‌బాబు ఆదేశాల మేరకు పోలంరెడ్డి దినేష్‌రెడ్డి నియోజకవర్గంలో పార్టీ పటిష్టత కోసం సుడిగాలి పర్యటన చేపట్టారు. జిల్లాలో మారిన రాజకీయ పరిస్థితుల కారణంగా కోవూరు దేశం సీటును రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సతీమణి ప్రశాంతిరెడ్డికే అధిష్టానవర్గం ఖాయం చేశారు. దీంతో పోలంరెడ్డి దినేష్‌రెడ్డి వారి తండ్రి మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులురెడ్డిలు శుక్రవారం రాజుపాలెంలోని పీఎస్ఆర్ కళ్యాణ మండపంలో నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించిన నేతలు కార్యకర్తలు, అభిమానులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కార్యకర్తల అభీష్టం మేరకే తాము నడుచుకుం టామని ఈ సందర్భంగా పోలంరెడ్డి దినేష్‌రెడ్డి చెప్పడం జరిగింది. ఇప్పటికే కోవూరు నియోజకవర్గంలో మూడు గ్రూపులు తయారుగా ఉన్నాయి. జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరురెడ్డి ఒక గ్రూపుగానూ, రాష్ట్ర టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి ఒక గ్రూపుగానూ, ప్రస్తుతం పోలంరెడ్డి మరో గ్రూపుగానూ రాజకీయాలు చేస్తున్నారు. కోవూరులో పార్టీ కార్యక్రమాలు చేపట్టినా.. ఏ గ్రూపుకు ఆ గ్రూపే చేపడుతున్నారు తప్ప ఈ ఐదేళ్లలో ఎవరూ కూడా కలిసి కట్టుగా కార్యక్రమాలు చేసిన దాఖలాలు లేవు. కోవూరు నియోజకవర్గానికి మండల కేంద్రమైన కోవూరులో తెలుగుదేశం పార్టీకి రెండు కార్యాలయాలు ఉన్నాయి. ఒక కార్యాలయాన్ని పోలంరెడ్డి దినేష్‌రెడ్డి నిర్వహిస్తుండగా.. మరో కార్యా లయాన్ని వెంకటేశ్వర్లురెడ్డి నిర్వహిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఆవి ర్భావం నుంచి ఇప్పటివరకు జరిగిన 11 ఎన్నికల్లో 7 సార్లు తెలుగుదేశం రెండు సార్లు కాంగ్రెస్, రెండు సార్లు వైసీపీ విజయం సాధిం చాయి. గతంలో తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్న కోవూరును నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తమ కంచుకోటగా మార్చుకుని రెండు సార్లు వైసీపీ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ప్రస్తుతం టీడీపీ అభ్యర్థిగా అధిష్టానవర్గం ఎంపిక చేసిన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మూడు గ్రూపులను కలుసుకుని పోతుందా.. లేక నాల్గవ గ్రూపుగా కోవూరు చరిత్రలో మిగిలిపో తుందని ఆందోళనగా ఉందని టీడీపీ సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పార్టీ అధిష్టానవర్గం ఈ గ్రూపులను ఏకం చేయకపోతే ప్రసన్న గెలుపు నల్లేరుమీద నగకలాగా సాగిపోతుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## రూరల్ టీడీపీ నేతలతో వీపిఆర్ భేటీ



**నెల్లూరు మార్చి 15, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మార్కాపురం పరిశీలకుడు దొడ్డపనేని రాజానాయుడు నివాసంలో, శుక్రవారం రూరల్ నియోజకవర్గ నేతలతో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించాడు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీమంత్రి పొంగూరు నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి తదితరులు ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వీపిఆర్, శ్రీధర్‌రెడ్డిలకి రాజానాయుడు తదితరులు కీలకంగా పనిచేస్తున్న నేతలు, కార్యకర్తలను పరిచయం చేశాడు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్‌లో భారీమెజార్టీ ఎన్నికలుగా ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని నిర్ణయంచారు. అనంతరం 28, 29 డివిజన్లకు చెందిన కీలక నేతైన రాచమల్లుకి టీడీపీ కండువాను కప్పారు. నగర మేయర్ భానుశ్రీ, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, చెక్క సాయిసునీల్, హాజరత్‌నాయుడు, మన్నెం పెంచలనాయుడు, ఓబుల్‌రాజు, రఘురామయ్య, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దేవతా హోమాలు



**బుచ్చి మార్చి 15 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు గ్రామంలో శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి కుంభాభిషేకం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అత్యంత భక్తి శ్రద్దల నడుమ దేవతా హోమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలను ఆయుర్వేద ఆగమాచార్య సర్వదేత ప్రతిష్టా కల్ప గ్రంధకర్త అయలావర్ఘుల రామకృష్ణ శాస్త్రి, పంచ సహస్ర ప్రతిష్ఠాచార్యులు అయలావర్ఘుల నాగరాజశర్మ ద్విసహస్ర ప్రతిష్టాచార్య వాస్తు జ్యోతిష్య పండితులు అయలావర్ఘుల శివకుమార్‌శాస్త్రి పంచ వతాధిక ప్రతిష్ఠా చార్య,ఋుగ్వేద జ్యోతిష్య పండితులు నిర్వహించారు. ఉదయం ప్రాతః కాల పూజ, జప పారాయణము, అవాహిత,దేవతా హుమములు, గణపతి రుద్ర నవగ్రహ చండి సుదర్శన మూల మంత్రహోమాలు నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. సాయింకాలం మహా న్యాసం,ధాన్యదివాసం,పుష్పశయాధివాసములు,ఆధివాస హోమములు మంగళహారతి స్వస్తి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమ నిర్వాహకులుగా ఆలయ ధర్మకర్త పెనా ప్రభాకర్‌రెడ్డి ,ప్రధానర్చకులు మేళ్ల చెరువు ఆంజనేయశర్మ ,గ్రామ పెద్దలు నిర్వహించారు.

## బాధ్యతగా విధులు చేపట్టాలి



**కోవూరు, మార్చి 15 ప్రభాతవార్త :** గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి వారికి కేటాయించిన విధులు బాధ్యతలను సక్రమంగా నిర్వహించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని తహసీల్దార్ విజయశ్రీ అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన గ్రామ రెవెన్యూ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి ప్రతి గ్రామ రెవెన్యూ అధికారి వారి వారి పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలన చేపట్టి సమాచారాన్ని నోట్‌బుక్‌లో పొందు పరచుకోవాలన్నారు. అదేవిధంగా అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని సకాలంలో పరిష్కరించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ అధికారి వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమావేశంలో మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన వీఆర్‌వోలు ఉన్నారు.

## రూప్ కార్యాలయానికి విచ్చేసిన వీపిఆర్, పొంగూరులు



**నెల్లూరు మార్చి 15, ప్రభాతవార్త-వైద్యం** నగర డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్‌కుమార్‌యాదవ్ కార్యాలయానికి, రాజ్యసభ సభ్యుడు, తెలుగుదేశం పార్టీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీమంత్రి పొంగూరు నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, జనసేన దుగ్గిశెట్టి సుజయ్ బాబులు శుక్రవారం నగరంలోని జేమ్స్‌గార్డెన్‌లో ఉన్న కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా రూప్‌కుమార్ వారికి గజమాలలతో ఘనంగా స్వాగతం పలికాడు. వందలాది మంది టీడీపీ నాయకులు, కార్యకర్తల నడుమ వీపిఆర్, నారాయణలకి వేదపండితులచే ప్రత్యేక పూజలు చేయించాడు. అనంతరం నగరంలోని అనేక మంది కీలక నేతలను వారివురికి పరిచయం చేశాడు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ వైసీపీ అరాచకపాలనను అంతమొందించేందుకే టీడీపీ, జనసేన, బీజేపీలతో ఉమ్మడి కూటమి పోటీ చేస్తున్నాయన్నారు. ఖచ్చితంగా అత్యదిక మెజార్టీతో సీట్లు సాధించి ఈ కూటమి విజయఢంకా మోగించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తంచేశాడు. నగరంలో టీడీపీ హయాంలో రూ.5,200కోట్లతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నాడు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, పార్కులు, అన్న క్యాంటీన్లు, ఏసీ బస్‌షెల్టర్లు లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న సమయంలో, ఎన్నికల కోడ్ రావడంతో ఆ పనులు మిగిలిపోయాయని ఆయన అన్నాడు. అధికారంలోకి రాగానే నగరాన్ని నంబర్ వన్ సిటీగా తీర్చిదిద్దుతామన్నాడు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు అజాత శత్రువులని పొగడ్తలతో ముంచెత్తాడు. నగర, రూరల్, ఎంపీ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరం కష్టపడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఎస్‌కేఎం ఐస్ ఫ్యాక్టరీలో చోరీ



కోవూరు, మార్చి 15 ప్రభాతవార్త : కోవూరులోని జాతీయ రహదారిలో ఉన్న ఎస్‌కేఎం ఐస్ ఫ్యాక్టరీలో గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని దొంగలు లోనికి ప్రవేశించి వాచ్‌మెన్ రమణయ్యను కర్రకు గట్టిగా కట్టివేసి అరవకుండా నోట్లో గుడ్డ కుక్కి ఆ ప్రాంతంలో ఉన్న ట్రైర్ల కు సంబంధించిన ఇనుప రిమ్ము లు అపహరించుకుపోయారు. మొత్తం ముగ్గురు ఆటోలో వచ్చి ఐస్ ఫ్యాక్టరీ బయట ఆటో పెట్టి ఒక వ్యక్తి కాపలా ఉండి మరో ఇద్దరు లోనికి వచ్చి వాచ్‌మెన్‌ను బెదిరించి సుమారు రూ. 50 వేలు విలువ చేసే రిమ్ములను ఆటోలో తీసుకుపోయారు. ఈ మేరకు ఫ్యాక్టరీ యాజమాని మస్తాన్ శుక్రవారం కోవూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు సంఘటనా స్థలాన్ని కోవూరు పోలీసులు పరిశీలించారు. ఈ ప్రాంతంలో ఉన్న సీసీ కెమెరాల్లో నిక్షిప్తమై ఉన్న సీసీ పుటేజ్‌లను కూడా పోలీసులు పరిశీలించారు.

## సంక్షేమపథకాలు కొనసాగాలంటే మరోసారి జగన్ సిఎం కావాలి



**సంగం మార్చి 15 ప్రభాతవార్తసంగం** మండలంలోని పెరమన, జంగాలదొరువు గ్రామాలలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి విజయాభవయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్రాంలో సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్ళుగా చేసుకొని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలించారని అన్నారు. ప్రజలకు మరోసారి సంక్షేమపథకాలు అందలాంటే జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఆయన సూచించారు. పెరమన, జంగాలదొరువు గ్రామాల్లో సంక్షేమాభివృద్ది కోసం డిబీటి,నాన్ డిబిటి పథకాల రూపంలో ఇప్పటి వరకు 11.91 కోట్లు ముఖ్యమంత్రి అందజేయడం జరిగిందని చెప్పారు. రెవిన్యూ వ్యవస్థలో తెచ్చిన సంస్కరణల ఫలితంగా 108 మంది రైతుల భూ సమస్యలు పరిష్కారం అయ్యాయని అన్నారు. జగనన్న లేవుట్‌లకు 66.6 లక్షలు, స్వంత స్థలం కలిగినవారికి 43.2 లక్షలు ఇప్పటి వరకు అందచేయడం జరిగిందని చెప్పారు. మరోసారి మన ప్రభుత్వం వచ్చిన వెంటనే ఈ గ్రామాలకు మౌళిక వసతులు కల్పిస్తామని చెప్పారు. వైఎస్ఆర్ సిపి విజయం కోసం ప్రతి ఒక్కరు కలిసి కట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికలలో రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు మండల పార్టీ కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, కంఠాబత్తిన రఘునాదరెడ్డి,జడ్‌పిటిసి రావుల లక్ష్మీ, సొసైటీ అధ్యక్షులు పందిళ్లపల్లి శివకుమార్‌రెడ్డి,పెరమన,జందాల దొరువు వైసిపినాయకులు,కార్యకర్తలు ,గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాల పంపిణీలో పాల్గొన్న బియంఆర్



**అల్లూరు, మార్చి 15 ప్రభాతవార్త** అల్లూరు మండల పరిధిలోని ఇస్కపల్లి పంచాయతీలో ఇళ్ళ పట్టాలు పంపిణీ కార్యక్రమంలో శుక్రవారం రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు పాల్గొన్నారు. సొంత గ్రామానికి విచ్చేసిన బీద మస్తాన్‌రావుకు స్థానికులు, మహిళలు ఘనస్వాగతం పలికారు. ముందుగా 360 ఇళ్ళ పట్టాలను లబ్దిదారులకు బీద మస్తాన్‌రావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి మేలు జరిగే విధంగా లబ్దిదారు ఖాతాల్లోకి నగదు అందే విధంగా పరిపాలన కొనసాగించారన్నారు. మరలా జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా, నెల్లూరు ఎంపిగా పోటీ చేస్తున్న స్నేహితుడైన విజయసాయిరెడ్డిని, కావలి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని తిరిగి శాసనసభ్యుడుగా గెలిపించాలన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో వారిని గెలిపించు కోవాలని కోరారు. ముఖ్యంగా తన సొంత గ్రామం ఇస్కపల్లిలో ఇళ్ళ పట్టాలు పంపిణీ చేయడం సంతోషంగా వుందన్నారు. బియంఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా చుట్టుపక్కల గ్రామాలకు ఆర్ధికంగా అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు దేవరాల సుబ్రమణ్యం, నీలం సాయికుమార్, బీద రమేష్‌యాదవ్, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, సర్పంచ్ రంజిత్‌కుమార్, ముని రాజా, లబ్దిదారులు,వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మసీదుల వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య పనులు



**నెల్లూరు కార్పొరేషన్,మార్చి 15,ప్రభాతవార్త:** రంజాన్ పండుగ సందర్భంగా ఉపవాస దీక్షలు నగర వ్యాప్తం గా ప్రత్యేకంగా పారిశుద్ధ్య నిర్వాహన పనులు చేపడుతున్నామని నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖా ధికారి డాక్టర్ వెంకట రమణ తెలియ జేసారు.స్థానిక పెద్ద బజారు మార్కెట్ సమీపంలోని మసీదు ప్రాంగణం పరిసరాల్లో జరుగుతున్న పారి శుద్ధ్య పనులను డాక్టర్ శుక్రవారం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో భక్తులకు అసౌకరయన కలగకుండా నగర వ్యాప్తంగా అన్ని డివిజనుల్లో డ్రైను కాలువల్లో సిల్ట్ తొలగించి మురుగు పారుదలకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పందులు,పశువుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని,దోమల నియంత్రణకు అవసరమైన నివారణా చర్యలు క్రమంతప్పకుండా చేపడుతున్నామని డాక్టర్ వెల్లడించారు.

## ముగినిస ఇంటర్ పరీక్షలు

### -చివరిరోజు గైర్హాజరైన 601 మంది విద్యార్థులు



**నెల్లూరు,మార్చి15 ప్రభాతవార్త-విద్య** ఈ నెల 1వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు శుక్రవారంతో ముగిసాయి. చివరిరోజు పరీక్షలకు జనరల్,ఒకేషనల్ మొత్తంగా 22780 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 22 179మంది హాజరు అయ్యారు. 601 మంది విద్యార్థులు గైర్హాజరైయ్యారు. నెలూరు నగరంతోపాటూ జిల్లాలోని బుచ్చి, సంగం, ఆత్మకూరు, తదితర ప్రాంతాల్లో పరీక్షా కేంద్రాలను పరిశీ లించి సిబ్బందికి పలు సూచనలుజారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత 15 రోజులుగా ఇం టర్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించటం జరిగిందన్నారు. అన్నీ శాఖల అధికారులను సమన్వ యం చేసుకుంటూ విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షలురాసేలా అన్నీ చర్యలు తీసుకో వటం జరిగిందన్నారు. పరీక్షల నిర్వహణలో ఎదురైన కొద్ది పాటి సమస్యనలు సమీష్టి కృషితో అదిగమిం చటం జరిగిందన్నారు. అలాగే పరీక్షలు సజావుగా జరిగేందుకు సహకరించిన అందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణలో బోర్డునిభందనలను తూచా తప్పకుండా అమలు చేశామని, అన్నీ కేంద్రా ల్లో సిసి కెమెరాలను ఏరా ్పటుచేయటం జరిగిందన్నారు. అలాగేపరీక్షా కేంద్రాలను ఫిజికల్స్‌గా తనిఖీలు చేసేందుకు డిఈసీ సభ్యుల బృందంతోపాటూ ప్రత్యేక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటుచేసి, వినియో గించుకోవటం జరిగిందని గుర్తుచేశారు. త్వరలో ఎన్నికలు జరుగనున్న నేపద్యంలో పరీక్షా పేపర్ల మూలా ్యం ఖనాన్ని త్వరిత గతిన పూర్తిచేసేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. డిఈసి సభ్యు లు,పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం




నెల్లూరు అర్బన్,మార్చి15 ,ప్రభాతవార్తప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా,జిల్లా సివిల్ సప్లైస్ కార్యాలయంలో జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి వెంకటరమణ ఆధ్వర్యంలో ప్రపంచవినియోగదారుల హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వ హించారు .జిల్లా వినియోగదా రులు,రేషన్‌డీలర్లు,సివిల్ సప్లైస్ ఆఫీస్ సిబ్బంది,ఏఎస్‌ఓ అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని కలిసిన జనసేన అద్యక్షులు మాదవ్



**నెల్లూరు మార్చి 15, ప్రభాతవార్త-వైద్యం** కోవూరు నియోజకవర్గం తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని బుచ్చిరెడ్డిపాళెం మండలం జనసేన అద్యక్షులు మాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి ఆమె కు అభినందనలు తెలిపారు . ప్రశాంతిరెడ్డి విజయం కోసం పూర్తి స్థాయిలో కృషి చేస్తామని చెప్పారు.

## పెద్దిరెడ్డి వద్దకు రాపూరు మండల వైసిపి వర్గపోరు



**రాపూరు,మార్చి15ప్రభాతవార్త** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేల ఆధికార వైసిపి పార్టీలో వర్గపోరు రాపూరు మండలంలో తారాస్థాయికిచేరుకోంది. ఈ పంచాయితీ తిరుపతి పార్లమెంట్ రిజినల్ కో ఆర్డినేటర్ రాష్ట మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెంతకు చేరింది. శుక్రవారం పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలుచిగురుపాటి ప్రసన్న, యంపీపీ కుమ్మరిగుంట ప్రసన్న,మాజీ సొసైటీ ఛైర్మన్ చెన్ను బాస్కర రెడ్డిల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాపూరు మండలంలోని పలువురు యంపీటీసిలు,సర్పంచ్‌లు తిరుపతి విమానాశ్రయం వద్ద మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని కలుసుకోని రాంకుమార్‌రెడ్డి వైఖరిని ఆయనకు చెప్పారు. సమన్వయకర్తగా భాధ్యతలు స్వీకరించిన నాటి నుండి పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులను పక్కన పెట్టడంతో పాటు, అనేక అవమానాలకు తమను గురిచేశాడన్నారు. తమ వర్గానికి చెందిన వారిని అన్ని విధాల ఇబ్బందులకు గురిచేస్తూ అవమాన పరిచాడన్నారు. అటువంటి వ్యక్తికి పార్టీ టిక్కెట్ కేటాయిస్తే తాము ఎట్టి పరిస్థితులలో సహకరించమని తెల్చి చెప్పారు. ఇందుకు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి తానుఅర్జంట్ పనిమీద వెలుతున్నానని శనివారం తిరుపతిలో సమావేశం ఏర్పాటు చేసి చర్చిద్దామని నాయకులుకుచెప్పారు. రాపూరు మండలానికి చెందిన నాయకులతో పాటు వెంకటగిరికి చెందిన కలిమిలి రాంప్రసాద్ రెడ్డి,వెంకటగిరిరూరల్ నాయకుడు తంబిరెడ్డి శివా రెడ్డి, బాలయపల్లికి చెందిన మాజీ ఏయంసీ ఛైర్మన్ బాస్కర రావు, సినియర్‌నాయకుడు గోపిరెడ్డి తదితరులు సైతం రాంకుమార్ రెడ్డి వైఖరిపై ఫిర్యాదులు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గానికి చెందిన 6 మండలాల వైసిపి అసమ్మతి నేతలు వున్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లపురెడ్డి



**ఇందుకూరుపేట, మార్చి 15, ప్రభాతవార్త** మండలంలోని లేబూరు గ్రామంలో కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సిమెంట్ రోడ్డును శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ప్రసన్న కుమార్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి లేబూరు గ్రామ రైతులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జొన్నవాడ ఆలయ ఛైర్మన్, ఇందుకూరుపేట వైసీపీ మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర పసుగణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు గూడూరు ప్రభాకర్‌రెడ్డి, సదాశివరెడ్డి, దేవిస్పేట నాయకులు ప్రసాద్‌రెడ్డి, శ్రీహరికోట ప్రసాద్, కూనింగారి రమణయ్య, ఆవుల మహీధర్‌రెడ్డి, గొల్లపల్లి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## మళ్ళీ వైసిపి జెండాను ఎగురవేద్దాం : ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



**అనంతసాగరం,మార్చి15,ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమ పాలన అందించిన వైసిపి ప్రభుత్వానికి ఇచ్చిన హామీలను గాలికొదిలేసిన పెత్తందార్లకు మధ్య జరుగనున్న ఎన్నికల్లో ప్రజలంతా మళ్ళీ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి మళ్ళీ వైసిపి జెండాను ఎగురవేసేలా ఆశీర్వదించాలని ఆత్మకూరు నియోజపకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. అనంతసాగరం మండలంలో నిర్వహించిన విజయాభవ యాత్రలో భాగంగా గౌరవం, మంగుపల్లి, కామిరెడ్డిపాడుల్లో విజయాభవయాత్రను నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే మేకపాటికి ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా విజయాభవయాత్రలో ప్రజలతో ముఖాముఖి మాట్లాడిన ఎమ్మెల్యే మేకపాటి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అందజేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలనడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట ఆలడుతూ ప్రతిగ్రామానికి సంక్షేమాభివృద్ధికి ముఖ్యమంత్రి కోట్లాది రూపాయలు ను అందజేశారన్నారు. డిబీటీ, నాన్ డిబిటీ పథకాల ద్వారా గౌరవంలో 8.93కోట్లు, మంగుపల్లిలో 7.93కోట్లు, కామిరెడ్డిపాడులో 7.69కోట్లు అందజేశారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఈ గ్రామాల్లో సుమారు 40లక్షలతో అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు. గత ఐదేళ్ళ సంక్షేమ పాలనలో ప్రజలందరికీ చేసిన మేలును వివరిస్తూనే ప్రతి గ్రామానికి రానున్న రోజుల్లో చేయబోయే పనులను సైతం ముందే తెలియజేస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఓటు చాలా ముఖ్యమైనదని త్రపి ఒక్కరూ ఆలోచించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.ముఖ్యమంత్రి విద్య, వైద్యం, వ్యవసాయంలో అనేక సనంర్కరణలు తీసుకువచ్చారని దీంతో ప్రజా జీవితాల్లో వచ్చిన మార్పును గమనించాలన్నారు. నియోజకవర్గ ప్రజల కోసం హైలెవల్ కెనాల్ 2008లో నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి హయాంలో ప్రారంభించడం జరిగిందని కాంగ్రెస్ , తెలుగుదేశం ప్రభుత్వాలు పదేళ్ళపాటు అధికారంలో ఉన్నప్పటికీ పనులు జరగలేదని, ప్రస్తుతం వచ్చిన ప్రతి పక్ష పార్టీ అభ్యర్థి తాను పూర్తిచేస్తానని చెబుతున్నారని గతంలో ఆయనే ఇక్కడ ప్రాతినిధ్యం వహించిన సమయంలో ఎందుకు చేయలేకపోయారన్నారు. రానున్న రోజుల్లో ముఖ్యమ ంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం హైలెవల్ కెనాల్ పూర్తిచేసే హామీని ప్రజలకు ఇస్తున్నానని మూడేళ్ళలోనే పూర్తిచేస్తామన్నారు. ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 130సార్లు బటన్‌నొక్కారని రానున్న ఎన్నికల్లో ఆయన కోసం ప్రజలు రెండుసార్లు ఫ్యాన్ గుర్తుపై బటన్‌నొక్కి 175కు 175స్థానాలు వైసిపి అభ్యర్థులు విజయం సాధించేలా ఆశీర్వదించాలని కోరారు.